RNI NO: TELTEL/2023/88524

# జ్వాల తెలుగు న్యూస్

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

02 ఏప్రిల్ 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 122

# కాళేశ్వరానికి గండం

## కాళేశ్వరం పునరుద్ధరణకు 'కాలం' గండం



**ముగియని పరీక్షలు..**
**ప్రశ్నార్థకంగా పునరుద్ధరణ!**
**గడువు ముగుస్తున్నా కదలని ఫైళ్లు**
**మేడిగడ్డ 7వ బ్లాక్‌పై వీడని సందిగ్ధత**
**పరీక్షల సుడిగుండంలో కాళేశ్వరం**
**ఈ ఏడాది మరమ్మతులు కష్టమేనా?**

**హైదరాబాద్ ఏప్రిల్ 01:** తెలంగాణ జీవనాడి అని చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు భవితవ్యం ఇప్పుడు నీటి మూటగా మారుతోంది. గత ఏడాది అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన నాటి నుంచి నేటి వరకు మరమ్మతు పనులు ఒక అడుగు ముందుకు పడితే, నాలుగు అడుగులు వెనక్కి పడుతున్నాయి. జూన్ కల్లా పరీక్షలు పూర్తి చేయాలన్న జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరికలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు.

**కీలక పరీక్షలన్నీ పెండింగే!**

బ్యారేజీల పటిష్ఠతను తేల్చేందుకు అవసరమైన 'జియో టెక్నికల్', 'జియో ఫిజికల్' ఇన్వెస్టిగేషన్లు ఇంకా కార్యరూపం దాల్చలేదు. కాంక్రీట్ నాణ్యతను పరీక్షించే ఖూం పరీక్షలు 8 బ్లాక్‌లకు గానూ కేవలం 5 చోట్ల మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన 3 బ్లాక్‌ల నివేదిక వస్తేనే ప్రాజెక్టు తదుపరి కార్యాచరణపై స్పష్టత వస్తుంది. స్ట్రక్చర్ పటిష్ఠత కోసం వేయాల్సిన 30 బోర్‌హోల్స్, సీపేజీ విశ్లేషణకు అవసరమైన 16 బోర్‌హోల్స్ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అత్యంత కీలకమైన టోమోగ్రఫీ పరీక్షలు 458 చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4 మాత్రమే పూర్తయ్యాయంటే పరిస్థితి ఎంత నిమ్మకు నీరెత్తినట్లు ఉందో అర్థం చేసుకోవచ్చు.

**7వ బ్లాక్: అగాధంలోనే భవిష్యత్తు?**

మేడిగడ్డలో కుంగిపోయిన 7వ బ్లాక్‌ను ఏం చేయాలనే అంశంపై ఇంకా క్లారిటీ రాలేదు. ఆ బ్లాక్‌ను పూర్తిగా తొలగించాలా

మిగతా 2లో



## అసోంలో బీజేపీ 'హ్యాట్రిక్' ఖాయం..

**కాంగ్రెస్ యువరాజుకు ఓటముల సెంచరీ!**
**గోగాముఖ్ గర్జనలో ప్రధాని మోదీ ధీమా..**
**యూసీసీ అమలు, ఉచిత విద్యపై కీలక హామీలు**

**గోగాముఖ్ (అసోం): ఏప్రిల్ 01:** అసోం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. అసోంలో బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించి 'హ్యాట్రిక్' కొట్టబోతుందని, అదే సమయంలో కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజు (రాహుల్ గాంధీ) ఓటముల సెంచరీ పూర్తి చేసుకోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. అసోం ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక జరిగిన తన మొదటి బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు.

**విభజన రాజకీయాలకు స్వస్తి.. యూసీసీకి పచ్చజెండా**

రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగాలంటే బీజేపీ అవసరమని ప్రధాని ఉద్ఘాటించారు. అసోంలో యూనిఫామ్ సివిల్ కోడ్ ని అమలు చేస్తామని మోదీ స్పష్టం చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం మత హింస బిల్లు ద్వారా మెజారిటీ వర్గాన్ని దోషులుగా చిత్రించే ప్రయత్నం చేసిందని, ఇప్పుడు మళ్లీ అలాంటి విభజన రాజకీయాలనే కాంగ్రెస్ నమ్ముకుందని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఆదివాసీల హక్కులను కాపాడతామని ఓటర్లకు హామీ ఇచ్చారు.

దశాబ్ద కాలపు అభివృద్ధి: తుపాకులు వీడి.. ప్రగతి వైపు


గత పదేళ్ల ఎన్డీయే పాలనను 'సేవ-సుపరిపాలన' యుగంగా మోదీ అభివర్ణించారు.కాంగ్రెస్ హయాంలో అశాంతితో ఉన్న అసోం, గత పదేళ్లలో వేలాది మంది యువత తుపాకులు వదిలి ప్రధాన స్రవంతిలోకి రావడంతో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. మొదట

మిగతా 2లో

## బీజేపీ కార్యాలయం వద్ద పేలుడు

**బాంబు విసిరిన దుండగులు!**
**బైక్‌పై వచ్చి నాటు బాంబుతో దాడి..**
**సీసీటీవీ ఫుటేజ ఆధారంగా పోలీసుల వేట**

2



పంజాబ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం వెలుపల బుధవారం సాయంత్రం సంభవించిన పేలుడు తీవ్ర కలకలం రేపింది. చండీగఢ్ సెక్టార్ 37లోని పార్టీ ప్రధాన కార్యాలయం లక్ష్యంగా దుండగులు నాటు బాంబు విసిరినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు

## నేలతల్లి సేవలో 'టెక్' గ్రాడ్యుయేట్లు

**అగ్రికల్చర్ ఏ సాఫ్ట్‌వేర్ రేంజ్**
**పట్టా రాకముందే భారీ ప్యాకేజీలతో ఉద్యోగాలు!**
**జయశంకర్ వర్సిటీ మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 100% నియామకాలు**
**వ్యవసాయ విద్యకు పెరిగిన క్రేజ్**




**హైదరాబాద్ ఏప్రిల్ 01:** సాంప్రదాయ ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సుల హవాకు కాలం చెల్లుతోంది. ఇప్పుడు యువత చూపు 'నేలతల్లి' సేవల వైపు మళ్లింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో సాఫ్ట్‌వేర్ రంగంలో అనిశ్చితి నెలకొన్న తరుణంలో, అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లకు కార్పొరేట్ కంపెనీలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు దీటుగా వేతనాలు**

రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (ప్రాజీతూాఖ) నిర్వహించిన 2025-26 మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ ఒక సరికొత్త చరిత్రను సృష్టించింది. ఫ్రెషర్లకు నెలకు రూ. 30,000 నుండి రూ. 60,000 వరకు ప్రారంభ వేతనాలు లభిస్తున్నాయి.50కి పైగా జాతీయ, అంతర్జాతీయ బహుళజాతి కంపెనీలు ఈ మేళాలో పాల్గొని విద్యార్థుల ప్రతిభను గుర్తించాయి.

**అపారమైన ప్రభుత్వ, ప్రైవేటు అవకాశాలు**

బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన వారికి కేవలం ప్రైవేటు రంగమే కాకుండా, ప్రభుత్వ విభాగాల్లోనూ ఉన్నత స్థాయి ఉద్యోగాలు వేచి ఉన్నాయి నాబార్డ్ గ్రేడ్ ఆఫీసర్లుగా, స్పెషలిస్ట్ ఆఫీసర్లుగా స్థిరపడవచ్చు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ద్వారా దేశ సేవ చేసే అవకాశం. ద్వారా పీజీ, పీహెచ్‌డీ చేసిన వారికి నెలకు రూ. 31,000 స్టైపెండ్ నుంచి మొదలుకొని శాస్త్రవేత్తలుగా,

మిగతా 2లో

# తెలంగాణకు అన్యాయం

**అమరావతి బిల్లుపై లోక్‌సభలో వాడివేడి చర్చ**
**తెలంగాణ ఎంపీల గళం..**
**కేంద్రం వివరణ!**
**ఏపీ అభివృద్ధికి మా అభ్యంతరం లేదు.. కానీ తెలంగాణ హామీల మాటేమిటి?**



**ఢిల్లీ ఏప్రిల్ 01:** ఢిల్లీ వేదికగా లోక్‌సభలో అమరావతి రాజధాని చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చ తెలుగు రాష్ట్రాల విభజన హామీల చుట్టూ తిరిగింది. ఏపీకి నిధులివ్వడాన్ని స్వాగతిస్తూనే, తెలంగాణకు జరుగుతున్న 'వివక్ష'పై కాంగ్రెస్ ఎంపీలు విరుచుకుపడ్డారు.

తెలంగాణ ఎంపీల డిమాండ్లు: "వివక్ష వద్దు - అభివృద్ధిలో వాటా కావాలి"

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మరియు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సభలో తెలంగాణ వాణిని బలంగా వినిపించారు. వారి ప్రధాన డిమాండ్లు ఇవే:

నిధుల కేటాయింపు: ఏపీకి వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు, బనకచర్ల వంటి పథకాలకు నిధులిస్తున్నట్లే, తెలంగాణకు కూడా సమాన స్థాయిలో కేటాయింపులు జరపాలి.

విమానాశ్రయాల విస్తరణ: ఏపీలో 8-9

మిగతా 2లో

## హైకోర్టు కీలక ఆదేశాలు

**సంతానం లేని మహిళల ఆస్తిపై భర్తలకు 'నో' ఎంట్రీ**
**ఆర్డీవో, జేసీ ఉత్తర్వుల రద్దు..**
**వారసురాలిగా దేవిక మానస ఖరారు**

2



## యుద్ధం సెగ 'బెడ్‌రూమ్'కూ


**పశ్చిమాసియా సంక్షోభం!**
**కొండెక్కుతున్న కండోమ్ ధరలు**
**ముడిసరుకుల కొరతతో తయారీ రంగం విలవిల**

2



# సర్పంచ్ ఎన్నికపై అభ్యంతరాలా?

**అయితే 'ఎలక్షన్ పిటిషన్' వేయాల్సిందే!**
**హైకోర్టు కీలక తీర్పు – సర్పంచ్ వయసు వివాదంపై ఆర్డీవో ఉత్తర్వులు సమర్థన**



2

హైదరాబాద్, ఏప్రిల్ 1 : సర్పంచ్ ఎన్నికల్లో తలెత్తే వివాదాలపై నేరుగా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడం చెల్లదని గౌరవ హైకోర్టు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్దేశిత ప్రక్రియను అనుసరించాలని, ఏవైనా అభ్యంతరాలుంటే సంబంధిత అధికారుల వద్ద 'ఎలక్షన్ పిటిషన్' దాఖలు చేసుకోవాలని సూచించింది.

## కాళేశ్వరానికి గండం

లేదా ఆధునిక సాంకేతికతతో స్థిరీకరించాలా అన్నది తేలాల్సి ఉంది. డ్రిల్లింగ్ మిషన్ల కొరత, సాంకేతిక అవరోధాల వల్ల ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయి.కేవలం మేడిగడ్డ మాత్రమే కాదు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. అన్నారం బ్యారేజీలో పేరుకుపోయిన భారీ ఇసుక మేటలను తొలగిస్తే తప్ప పరీక్షలు నిర్వహించలేమని పుణె శాస్త్రవేత్తలు తేల్చి చెప్పారు. సీపేజీ (నీటి లీకేజీ) సమస్యల దృష్ట్యా, మరమ్మతులు పూర్తయ్యే వరకు ఈ బ్యారేజీలలో నీటిని నిల్వ చేయవద్దని చీఫ్‌ఈ కఠిన ఆదేశాలు ఇచ్చింది. దీనివల్ల రాబోయే సాగు సీజన్‌పై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.

వచ్చే వానాకాలం లోపు సాధ్యమేనా?

సాధారణంగా మే, జూన్ మాసాల్లోనే ఈ పరీక్షలన్నీ పూర్తి చేసి, వర్షాకాలం వరదలు రాకముందే పనులు ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ, ఇప్పటివరకు 2ఊ, 3ఊ హైడ్రాలిక్ మోడల్ స్టడీస్ వంటి ప్రాథమిక అధ్యయనాలే మొదలుకాలేదు. ప్రాజెక్టు ఇంజినీర్లు చీఫ్‌ఈ కి ఇచ్చిన నివేదికల్లో జూన్ ఆఖరుకు పూర్తి చేస్తామని చెబుతున్నా, వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయి. ఒకవైపు కాలం వేగంగా కదులుతోంది, మరోవైపు సాంకేతిక పరీక్షలు మొరాయిస్తున్నాయి. అధికారులు, ప్రభుత్వం సమన్వయంతో స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోకపోతే, కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ ప్రక్రియ ఈ ఏడాది కూడా 'ప్రశ్నార్థకం'గానే మిగిలిపోనుంది.

## నేలతల్లి సేవలో 'టెక్' గ్రాడ్యుయేట్లు

ప్రొఫెసర్లుగా 116 జాతీయ సంస్థల్లో అవకాశాలు ఉన్నాయి.

**'డిగ్నిటీ ఆఫ్ లేబర్' - వర్సిటీ వీసీ విశ్లేషణ**

"మంచి ఉపాధి అవకాశాలు ఉన్న విద్య ఏదైనా ఉందంటే అది వ్యవసాయ విద్యే" అని వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గర్వంగా చెబుతున్నారు. ఆయన మాటల్లో. "ఈ రంగంలో నిరుద్యోగం అనేదే లేదు. చదువుకున్న ప్రతి విద్యార్థికి పని చేసే ఓపిక, కష్టపడే తత్వం ఉంటే చాలు. అందుకే మెగా డ్రైవ్ పెట్టినా కేవలం 500 మందే వచ్చారు, మిగతా వారంతా అప్పటికే వివిధ రంగాల్లో స్థిరపడిపోయారు."

**థియరీ కంటే 'రియాలిటీ' ముఖ్యం**

కేవలం పుస్తకాల్లో చదివిన చదువు మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించగలిగే నేర్పున్న వారికే కంపెనీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. రసాయన సేద్యం నుంచి సేంద్రీయ సేద్యం వైపు రైతులను మళ్లించడమే తమ లక్ష్యమని నేటి యువ పట్టభద్రులు ఆకాంక్షిస్తున్నారు.ఒకప్పుడు కేవలం సాగుకే పరిమితమైన వ్యవసాయం, నేడు హైటెక్ టెక్నాలజీతో కూడిన వృత్తి విద్యగా రూపుదిద్దుకుంది. నిరుద్యోగ సమస్య లేని రంగంగా, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న అగ్రికల్చర్ కోర్సులే భవిష్యత్తులో విద్యార్థుల తొలి ప్రాధాన్యత కానున్నాయి.

## సర్పంచ్ ఎన్నికపై అభ్యంతరాలా?

**హైదరాబాద్, ఏప్రిల్ 1 :** సర్పంచ్ ఎన్నికల్లో తలెత్తే వివాదాలపై నేరుగా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడం చెల్లదని గౌరవ హైకోర్టు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్దేశిత ప్రక్రియను అనుసరించాలని, ఏవైనా అభ్యంతరాలుంటే సంబంధిత అధికారుల వద్ద 'ఎలక్షన్ పిటిషన్' దాఖలు చేసుకోవాలని సూచించింది.

**ఏమిటీ వివాదం?**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా, తిర్యాణి (టీ)-సిర్పూర్ మండలం దోరపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన సోయం సమీర ఎన్నికపై వివాదం నెలకొంది. ఆమెకు సర్పంచ్‌గా పోటీ చేసేందుకు కావాల్సిన కనీస వయసు (21 ఏండ్లు) లేదన్న కారణంతో, ఏజెన్సీ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఆమె ఎన్నికను రద్దు చేశారు. ఆమె స్థానంలో మరొకరిని సర్పంచ్‌గా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

**హైకోర్టు కీలక వ్యాఖ్యలు:**

సెక్షన్ 242 ప్రాధాన్యత: పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 242 ప్రకారం, ఎన్నికల వివాదాలపై తొలుత సంబంధిత అధికారి ముందే ఎలక్షన్ పిటిషన్ వేయాలి తప్ప, నేరుగా హైకోర్టును ఆశ్రయించడం సరికాదని కోర్టు పేర్కొంది.

**ఆర్డీవోకు పూర్తి అధికారం:** 2019 నాటి జీవో నంబర్ 4 ప్రకారం గిరిజన ప్రాంతాల్లో ఆర్డీవోనే ఏజెన్సీ డివిజనల్ అధికారిగా వ్యవహరిస్తారని కోర్టు గుర్తుచేసింది. ఈ జీవో ప్రకారం సర్పంచ్ ఎన్నికను రద్దు చేసే లేదా మార్పులు చేసే అధికారం ఆర్డీవోకు ఉంటుందని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది.

## అసోంలో బీజేపీ 'హ్యాట్రిక్' ఖాయం..

శర్బానంద సోనోవాల్, తర్వాత హిమంత బిశ్వశర్మ నాయకత్వంలో అసోం మౌలిక సదుపాయాల్లో భారీ మార్పులు చూసిందని కొనియాడారు.

**మేనిఫెస్టోలోని 'మోదీ' గ్యారెంటీలు**

బీజేపీ విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలోని ప్రధానాంశాలను ప్రధాని ప్రజల ముందుంచారు:

**ఉచిత విద్య:** పేద కుటుంబాల విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.

**మహిళా సాధికారత:** 'లఖ్‌పతి దీదీ' పథకం ద్వారా 40 లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యమని చెప్పారు.

**ఆవాస్ యోజన:** పీఎం ఆవాస్ యోజన ద్వారా రాష్ట్రంలో 15 లక్షలకు పైగా కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.

## తెలంగాణకు అన్యాయం

విమానాశ్రయాలు ఉంటే, తెలంగాణలో కేవలం ఒకటి మాత్రమే ఉండటం అన్యాయం. కొత్తగూడెం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు కేంద్రం సహకరించాలి.

ముంపు ప్రాంతాల రక్షణ: పోలవరం వెనక జలాల వల్ల భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లోని 2 లక్షల మందికి ముప్పు పొంచి ఉంది. తక్షణమే కరకట్టలు నిర్మించి రక్షణ కల్పించాలి.

**విభజన హామీలు:** బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి. వెనుకబడిన జిల్లాలైన ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలి.

**గ్రామ పంచాయతీల వాపస్:** విభజన సమయంలో ఏపీలో కలిపిన 4 గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణకు అప్పగించాలి.

"జూన్ 2వ తేదీని బ్లాక్‌డేగా చూడవద్దు.. ఆ రోజును రెండు రాష్ట్రాల అభివృద్ధి దినంగా పరిగణించాలి." - రఘురాం రెడ్డి, ఎంపీ

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కౌంటర్: "రాజధాని లేకపోవడం దురదృష్టకరం"**

అమరావతి బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూనే, కాంగ్రెస్ విమర్శలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు విభజన జరిగి పదేళ్లవుతున్నా ఏపీకి రాజధాని లేకపోవడం బాధాకరం. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం కట్టుబడి ఉంది. తెలంగాణలో విమానాశ్రయాలు పెరగకపోవడానికి గత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు భూములివ్వడంలో గత ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి అభివృద్ధి చెందాలని, ఏపీలో ఇప్పటికే ట్రైబల్ యూనివర్సిటీ వంటి సంస్థలను కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపారు.

## యుద్ధం సెగ 'బెడ్‌రూమ్'కూ

ఢిల్లీ ఏప్రిల్ 01 పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం అంతర్జాతీయ సరఫరా గొలుసును (సాబజూజూశ్రీం జప్తుఖఅఆ) ఛిన్నాభిన్నం చేస్తోంది. ఇప్పటికే ఇంధనం, వంట గ్యాస్ ధరలపై పడిన ప్రభావం, ఇప్పుడు గర్భనిరోధక సాధనాలైన కండోమ్‌ల ధరల రూపంలో వినియోగదారులకు షాక్ ఇవ్వనుంది. పెట్రోకెమికల్ ఉత్పత్తుల కొరత కండోమ్ తయారీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది.

**ముడిసరుకుల ధరల మోత: 50 శాతం పెరిగే ఛాన్స్!**

కండోమ్‌ల ఉత్పత్తిలో అత్యంత కీలకమైన అమ్మోనియా, సిలికాన్ ఆయిల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతంగా పెరిగాయి. : ప్రస్తుతం అమ్మోనియా లభ్యత తగ్గిపోవడంతో, వీటి ధరలు ఏకంగా 40 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కండోమ్ తయారీకి వినియోగించే సిలికాన్ ఆయిల్ ధర ఇప్పటికే సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరింది.

**భారత కండోమ్ మార్కెట్ పరిస్థితి**

భారత్‌లో కండోమ్ తయారీ రంగం సుమారు రూ. 8,000 కోట్ల విలువైనది. దేశవ్యాప్తంగా ఏటా దాదాపు 400 కోట్ల యూనిట్ల కండోమ్‌లు ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, తాజా సంక్షోభం కారణంగా ప్రముఖ తయారీ సంస్థలు తమ ఉత్పత్తిని గణనీయంగా తగ్గించుకుంటున్నాయి. ముడిసరుకుల ధరలు ఇదే రీతిలో కొనసాగితే, మార్కెట్లో కండోమ్ ప్యాకెట్ల ధరలు భారీగా పెరగడం ఖాయమని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. సామాజిక కోణం: కండోమ్ ధరలు పెరగడం వల్ల కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై ఏదైనా ప్రభావం పడే అవకాశం ఉందా అనే కోణాన్ని స్పృశిస్తే కథనానికి మరింత ప్రాముఖ్యత లభిస్తుంది.

## బీజేపీ కార్యాలయం వద్ద పేలుడు

చండీగఢ్ ఏప్రిల్ 01: పంజాబ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం వెలుపల బుధవారం సాయంత్రం సంభవించిన పేలుడు తీవ్ర కలకలం రేపింది. చండీగఢ్ సెక్టార్ 37లోని పార్టీ ప్రధాన కార్యాలయం లక్ష్యంగా దుండగులు నాటు బాంబు విసిరినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనతో నగరంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి.

**సాయంత్రం 5 గంటలకు అసలేం జరిగింది?** పోలీసులు మరియు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. బుధవారం సాయంత్రం సరిగ్గా 5 గంటల సమయంలో బీజేపీ కార్యాలయం బయట ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. బైక్‌పై వచ్చిన ఇద్దరు అపరిచిత వ్యక్తులు కార్యాలయం గేటు సమీపంలో నాటు బాంబు (లేదా ముడి పేలుడు పరికరం) విసిరి క్షణాల్లో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ పేలుడు తీవ్రతకు అక్కడ పార్క్ చేసి ఉన్న ఒక స్కూటీతో పాటు, ఒక కారు కిటికీ అద్దాలు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.

**రంగంలోకి ఫోరెన్సిక్ బృందాలు - భద్రత పటిష్టం**

ఘటన గురించి సమాచారం అందిన వెంటనే చండీగఢ్ పోలీసులు భారీగా అక్కడకు చేరుకున్నారు. పేలుడుకు వాడిన పదార్థాలను గుర్తించేందుకు సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ బృందాన్ని రప్పించి నమూనాలను సేకరించారు. భద్రతా పరమైన జాగ్రత్తల్లో భాగంగా బీజేపీ కార్యాలయం వద్ద కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని మోహ రించారు. కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

**నిందితుల కోసం గాలింపు.. అన్ని కోణాల్లో దర్యాప్తు**

"మేము ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాం. సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. నిందితులను త్వరలోనే పట్టుకుంటాం" అని ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారి వెల్లడించారు. రాజకీయ కోణంతో పాటు ఉగ్రవాద కోణంలోనూ దర్యాప్తు సాగుతున్నట్లు తెలుస్తోంది.

## హైకోర్టు కీలక ఆదేశాలు

**అమరావతి ఏప్రిల్ 01:** హిందూ వివాహిత మహిళకు తన తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా లేదా కానుకగా వచ్చిన ఆస్తిపై ఆమె భర్తకు ఎలాంటి హక్కు ఉండదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఒకవేళ ఆ మహిళకు సంతానం లేని పక్షంలో, ఆమె మరణానంతరం ఆ ఆస్తి తిరిగి ఆమె తండ్రి తరఫు చట్టబద్ధ వారసులకే చెందుతుందని న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు స్పష్టం చేశారు.

**కేసు నేపథ్యం: గిఫ్ట్ డీడ్ చుట్టూ వివాదం**

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామానికి చెందిన చిక్కాల వెంకాయమ్మ ఉదంతం ఈ తీర్పునకు దారితీసింది. వెంకాయమ్మ తనకున్న 1.50 ఎకరాల భూమిని 2002లో తన మొదటి మనవరాలు శ్రీవిరితకు గిఫ్ట్ డీడ్ ద్వారా ఇచ్చారు. 2005లో శ్రీవిరిత సంతానం లేకుండానే అకాల మరణం చెందారు. దీంతో వెంకాయమ్మ 2007లో ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి, 2011లో తన రెండో మనవరాలు దేవిక మానసకు ఆ భూమిని రాసిచ్చారు. శ్రీవిరిత భర్త శ్రీరామదొర ఈ భూమిపై హక్కు కోరుతూ రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు. ఆర్డీవో మరియు జాయింట్ కలెక్టర్ (జీజ) పరస్పరం విరుద్ధమైన ఆదేశాలు ఇవ్వడంతో వ్యవహారం హైకోర్టుకు చేరింది.

**హైకోర్టు తీర్పు - ప్రధానాంశాలు:**

న్యాయమూర్తి ఈ కేసును హిందూ వారసత్వ చట్టం-1956లోని నిబంధనల ప్రకారం విశ్లేషించారుసెక్షన్ 15(2) వర్తింపు: ఒక హిందూ మహిళ తన తండ్రి లేదా తల్లి నుండి పొందిన ఆస్తి విషయంలో, ఆమెకు కుమారులు లేదా కుమార్తెలు (సంతానం) లేకపోతే, ఆమె మరణం తర్వాత ఆ ఆస్తి భర్తకు కాకుండా తండ్రి వారసులకే చెందుతుంది. ఈ చట్టం ప్రకారం, శ్రీవిరిత మరణానంతరం ఆమె భర్త శ్రీరామదొరకు ఆ ఆస్తిపై ఎలాంటి చట్టబద్ధమైన హక్కు లభించదు.: గిఫ్ట్ డీడ్ రద్దును సవాలు చేసే అధికారం కేవలం బతికి ఉంటే శ్రీవిరితకు మాత్రమే ఉండేదని, ఆమె భర్తకు ఆ హక్కు లేదని కోర్టు తేల్చిచెప్పింది.

**దేవిక మానసకే భూమి** జేసీ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన హైకోర్టు, 1.50 ఎకరాల భూమిని రెండో మనవరాలు దేవిక మానస పేరు మీద రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని పాయకరావుపేట తహసీల్దార్‌ను ఆదేశించింది.

# కె జి ఆర్ సర్కిల్‌లో చలివేంద్రం ప్రారంభం

### భూపాల్ సేవా కార్యక్రమాలను కొనియాడిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఏప్రిల్ 01(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని కే జి ఆర్ సర్కిల్ వద్ద సామాజిక కార్యకర్త నరిగూడెం భూపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13వ చలివేంద్రాన్ని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, అమీన్పూర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరు గోపాల్, ప్రమోదర్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

**నిరంతర సేవ అభినందనీయం: తుమ్మల పాండురంగారెడ్డి**

ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడం అన్ని దానాల కన్నా మిన్న అని కొనియాడారు. నరిగూడెం భూపాల్ గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించడం ఆయనలోని సేవా దృక్పథానికి నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో భూపాల్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

**సేవలోనే తృప్తి ఉంది: నరిగూడెం భూపాల్**

అనంతరం కార్యక్రమ నిర్వాహకులు నరిగూడెం భూపాల్ మాట్లాడుతూ.. ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో సామాన్యులకు అండగా నిలవాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా కే జి ఆర్ సర్కిల్ వద్ద ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. తమ పిలుపును మన్నించి విచ్చేసిన మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి గారికి మరియు ఇతర నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ గ్రామ పెద్దలు నల మధుసూదన్ రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, నల గోవర్ధన్ రెడ్డి,మహేందర్ రెడ్డి, చోటకూరి మహిపాల్ రెడ్డి, యాదగిరి, నరసింహ, నిమ్మగల మహేష్, నిమ్మగల శేఖర్, నరేష్, నరేందర్, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..






## చేగుంట ఉల్లితిమ్మాయి పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**చేగుంట ఏప్రిల్ 1 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం ఉల్లి తిమ్మాయపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో మంజూరు అయిన సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ గ్రామ పాలకవర్గం ఈరోజు ప్రారంభించడం జరిగినది. సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామానికి ఇంకా నిధులు తీసుకువచ్చి మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ,ఉపసర్పంచ్. నీరుడి లావణ్య,వార్డ్ సభ్యులు అత్కూరి యాదగిరి, స్వామి, అంజగౌడ్, వెంకటమ్మ మనుష, నర్సింలు, రాణి, గ్రామ ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# చేగుంటలో చికెన్ షాపుల యజమానులు భారీ ర్యాలీ

చేగుంట ఏప్రిల్ 1 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలశీచేగుంట పట్టణంలో ?తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపుల బంద్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో వ్యాపారులు షాపులు మూసివేసి నిరసన ర్యాలీ నిర్వహించారు. పౌల్ట్రీ కంపెనీలు రిటైల్ వ్యాపారులకు ఇచ్చే మార్జిన్‌ను భారీగా తగ్గించడం వల్ల తాము తీవ్ర నష్టాల్లో ఉన్నామని, దుకాణాల అద్దెలు, కరెంటు బిల్లులు, కార్మికుల జీతాలు చెల్లించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీకి చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు సతీష్, వార్డు సభ్యులు ఆరిఫ్ తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రఫీ మాట్లాడుతూ.. సామాన్యుల ఆహార అలవాట్లలో కీలకమైన చికెన్ విక్రయాలపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, కంపెనీల ఏకపక్ష నిర్ణయాల వల్ల చిన్న వ్యాపారులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కంపెనీలతో మాట్లాడి వ్యాపారులకు న్యాయమైన మార్జిన్ దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు. షాపు యజమాని షకీల్ మాట్లాడుతూ.. రవాణా ఖర్చులు పెరిగినా కంపెనీలు తమకు ఇచ్చే కమీషన్ పెంచకపోవడం అన్యాయమని, న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు మహమ్మద్ సలీం, మహమ్మద్ కలీం, హామీద్, కటిక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# పండర్ పురి చాయ్ హోటల్ ను ప్రారంభించిన సర్పంచ్ సాయికుమార్ గౌడ్




చేగుంట ఏప్రిల్ 0 1 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలం వడియారం గ్రామంలో పశీడర్ పురి చాయ్ హోటల్ ను గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ప్రారంభించారు హోటల్ యజమానులు అయిన నవీన్, పవన్,నూలను అభినందించాడు.



సర్పంచ్ మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు పోకుండా తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా ఇలా సొంత కాళ్ళ మీద నిలబడాలి అని అన్నారు అనంతరం హోటల్ యజమానులు సర్పంచ్ కి వార్డ్ మెంబర్లకు అతిథులకు శల్వాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్, ఉప సర్పంచ్ నాగరాజు, వార్డ్ నెంబర్లు శ్రావణ్,అనిల్, కుమార్, గ్రామ యువకులు శంకర్, నర్సింహులు, నదీమ్, గ్రామ పెద్దలు, బంధువులు, మిత్రబృందం, పాల్గొనడం జరిగినది

# ఐదోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బీరంగూడ జగన్ మోహన్ రెడ్డి

(స్పెషల్ కరస్పాండెంట్)షాద్‌నగర్,ఏప్రిల్,1,మెదక్ టుడే న్యూస్:షాద్‌నగర్ అదనపు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం మధ్యాహ్నం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఐదోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బీరంగూడ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సునీల్ గౌడ్, ఏవి కృష్ణరావు హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు బీరంగూడ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కక్షిదారులకు సత్వరంగా మరియు ఖచ్చితమైన న్యాయసేవలు అందించడం ప్రతి న్యాయవాది బాధ్యత అని పేర్కొన్నారు. బార్ మరియు బెంచ్ మధ్య సమన్వయం బలంగా ఉండాలని, న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెంపొందించేలా పని చేయాలని సూచించారు. కోర్టు పరిసరాల్లో పార్కింగ్ సమస్య పరిష్కారం, వెల్ఫేర్ స్టాంపుల అందుబాటు, గార్డెనింగ్, టాయిలెట్ పునర్నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, షాద్‌నగర్ కోర్టు రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం మున్సిఫ్ కోర్టుగా నలుగురు న్యాయవాదులతో ప్రారంభమైన ఈ కోర్టు, ప్రస్తుతం జిల్లా కోర్టుగా 168 మంది న్యాయవాదులతో కొనసాగడం ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఎంఏ కరీం, కంచి రాజగోపాల్, చెంది మహేందర్ రెడ్డి తదితరులు నూతన మరియు మాజీ పాలకవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఐదోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జగన్ మోహన్ రెడ్డికి భారీ గజమాలతో ప్రత్యేక సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సబియా సుల్తానా, జనరల్ సెక్రటరీ చెక్కలి శ్రీనివాస మూర్తి, జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, ట్రెజరర్ ఎండి రహిమోద్దీన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ డ్యాగ శంకర్, లైబ్రరీ సెక్రటరీ జయమ్మతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గీతంలో శ్రేష్ఠతకు ప్రోత్సాహకం

## ప్రతిభావంతులైె విద్యార్థులకు ఏస్ అవార్డులు-2026 ప్రదానం





పటాన్ చెరు ఏప్రిల్ 01 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి శ్రేష్ఠతకు పట్టంకట్టి, ప్రతిభావంతులను ప్రోత్సహించే లక్ష్యంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ఏస్ అవార్డులు-2026ను ప్రదానం చేసింది. ఉత్సాహభరితమైన, చైతన్యవంతమైన ప్రాంగణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, శ్రేష్ఠత, ఆవిష్కరణ, విద్యార్థుల సంపూర్ణ విజయాలను వేడుకగా జరుపుకుంది. విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి, ఇతరులకు ప్రేరణగా నిలిచింది. ఆవిష్కరణ, సాంకేతికత, సృజనాత్మక శ్రేష్ఠత, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి విభాగాలలో అత్యుత్తమ విజయాలకు గుర్తింపుగా ఈ ఏస్ అవార్డులను ఇచ్చి ప్రోత్సహించారు. వీటితో పాటు ఉత్తమ అథ్లెట్ (యువతీ యువకులు), ఈ యేటి మేటి జట్టు (టీమ్ ఆఫ్ ది ఇయర్), వర్ధమాన క్రీడా ప్రతిభ, క్రీడా ప్రదర్శనలో శ్రేష్ఠత వంటి అవార్డుల ద్వారా క్రీడా రంగంలోని అత్యుత్తమ ప్రతిభావంతులను కూడా సత్కరించారు. అలాగే, విద్యార్థి క్లబ్బులు, ప్రత్యేక ఆసక్తి సమూహాలు (ఎస్ఐజీలు) - వారి సృజనాత్మకత, సహకారం, ప్రాంగణ భాగస్వామ్యానికి చేసిన కృషికి గుర్తింపును ఇవ్వడం ద్వారా బలమైన సామాజిక భావాన్ని పెంపొందించారు. విద్య, సహ-పాఠ్య రంగాలలో శ్రేష్ఠతను ప్రోత్సహించడం ద్వారా, అన్ని రంగాలలో రాణించే, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న వ్యక్తులను తీర్చిదిద్దాలనే గీతం యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది. అవార్డు గ్రహీతల స్ఫూర్తిదాయకమైన కథలతో తోటివారిలో ప్రేరణ, ఆకాంక్షలను ఈ కార్యక్రమం పెంపొందించింది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు; రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని, విజేతలకు అవార్డులను ప్రదానం చేసి, వారి వెన్నుతట్టి ప్రోత్సహించారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఫిజా అహ్మద్; స్పోర్ట్స్ మేనేజర్ సూరజ్ వాడపల్లి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్

## ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.

మెదక్,ఏప్రిల్,1,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి. ఏప్రిల్, 2న నిర్వహించబోయే గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభల నిర్వహణ పై బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సూచనలు ఇచ్చారు.గ్రామ సభలు, మున్సిపల్ సభలు పండగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ సభల్లో ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రెండున్నర సంవత్సరాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, అదేవిధంగా కొత్తగా మరికొన్ని పతాకాలు చేపట్టబోతుంది. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వార ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు, మున్సిపాలిటీలో ఈమేరకు అభివృద్ధి పనులు జరిగాయి, ఖర్చు చేసిన నిధులు తదితర విషయాలను గ్రామ సభ సందర్భంగా ప్రజలకు వివరించాలని సూచించారు. కొత్త పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఆయా గ్రామాల్లో ఇచ్చిన రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందిన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు, 500 రూపాయలకే సిలిండర్, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు తదితర అన్ని వివరాలతో కూడిన కరదీపికలు తయారు చేయించి గ్రామ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లు సైతం చదివి వినిపించాలని చెప్పారు. ఎవరైనా అర్జీలు ఇచ్చేవారు. ఉంటే వాళ్లనుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవాలని సూచించారు. గ్రామ సభకు అత్యధికంగా ప్రజలు వచ్చే విధంగా చూడాలని, గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టెంట్, షామియానా, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం చూసేందుకు టి.వి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.సభ ఉదయం 10 గంటలకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, సభ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలను మినిట్ టు మినిట్ కార్యక్రమాలను వివరించారు.ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.





## రుద్రారంలో ఘనంగా హనుమాన్ జయంతి హనుమాన్ దేవాలయం పునర్నిర్మానానికి భూమి పూజ హాజరైన ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు ఏప్రిల్ 01 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** హనుమంతుడు భక్తి, శక్తి, వినయం, నిస్వార్థ సేవలకు ప్రతీక అని.. ఆయన జీవితం మనుషులందరికీ ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల వీర



హనుమాన్ దేవాలయం పరిధిలోగల హనుమాన్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల వీర హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలు ధ్వంసం చేసిన నేపథ్యంలో.. దేవాలయం పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాలు ఎంత గానో దోహదపడతాయని తెలిపారు. హనుమాన్ దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్,ఏప్రిల్,1,మెదక్ టుడే న్యూస్:**ప్రతినిధి. పకడ్బందీగా జనగణన మొదటి విడతలో చేపట్టే ఇండ్ల గణన బ్లాకుల రూపకల్పన పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని ఇండ్ల గణన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జన గణన మొదటి దశలో బాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియ వచ్చే నెల మే 11నుంచి జూన్ 09 వరకు నిర్వహించే ఇండ్ల గణనకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇండ్ల గణన జాబితా బ్లాక్ లను తయారు చేయడానికి మండలంలోని ఒక రెవెన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని గరిష్టంగా 300ఇండ్లు లేదా 800 జనాబా ఉండేటట్లు ఇండ్ల గణన బ్లాక్ లను (సిఎంఎంఎస్) పోర్టల్ ద్వారా తయారు చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా పటిష్టంగా జనగణన బ్లాకుల రూపకల్పన ప్రక్రియ సమర్థవంతంగా



నిర్వహించాలన్నారు. (సిఎంఎంఎస్) పోర్టల్ నిర్వహణ చేసే ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చేసేందుకుతగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు.

## కర్తవ్య నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం

### వినాయక ఫంక్షన్ హాల్ వేదికగా మహేందర్ రిటైర్మెంట్ వేడుకలు

**మెదక్,ఏప్రిల్,1,మెదక్ టుడే న్యూస్:ప్రతినిధి.** మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా సేవలందించిన శ్రీ ఎస్. మహేందర్ పోలీస్ శాఖకు ఒక గొప్ప విలువైన సంపదగా నిలిచారు. ఆయన సేవలు, వ్యక్తిత్వం, విధి నిర్వహణలో చూపిన కట్టుబాటు పోలీస్ వ్యవస్థకు ఆదర్శంగా నిలిచేలా ఉన్నాయి. ఎస్సై స్థాయి నుండి ఎస్పీ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్థానం కేవలం పదోన్నతుల కథ మాత్రమే కాదు, నిబద్ధత, కృషి, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన ఒక ప్రేరణాత్మక ప్రయాణం. 1989లో ఎస్సైగా పోలీస్ శాఖలో అడుగుపెట్టిన మహేందర్ గారు మొదటి నుంచే తన కర్తవ్యాన్ని అత్యంత బాధ్యతతో నిర్వర్తించారు. కరీంనగర్ జిల్లా పలు పోలీస్ స్టేషన్లలో పనిచేసిన సమయంలో ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, చట్టాన్ని కాపాడటంలో తన ప్రత్యేక ముద్ర వేశారు. ప్రజలకు చేరువగా ఉండటం, బాధితులకు అండగా నిలవడం ఆయన సేవల ముఖ్య లక్షణాలు. సీఐగా ప్రమోషన్ పొందిన తరువాత కూడా ఆయన సేవల్లో అదే ఉత్సాహం కొనసాగింది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పనిచేసినప్పుడు నేర నియంత్రణలో సమర్థవంతమైన చర్యలు తీసుకున్నారు. కఠిన పరిస్థితుల్లో కూడా శాంతంగా వ్యవహరించడం, సమస్యలను చాకచక్యంగా పరిష్కరించడం ఆయన ప్రత్యేకత. డీఎస్పీ/ఏసీపీగా ఉన్న సమయంలో మామునూర్, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. ముఖ్యంగా హుస్నాబాద్ డివిజన్‌లో ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకోవడం ద్వారా పోలీసులపై నమ్మకాన్ని పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అడిషనల్ ఎస్పీగా, తరువాత అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహించినప్పుడు కూడా ఆయన తన పరిపాలనా నైపుణ్యాన్ని చాటుకున్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో అడ్మిన్ బాధ్యతలు నిర్వహిస్తూ శాఖలో క్రమశిక్షణ, సమర్థత పెంపొందించడంలో విశేష కృషి చేశారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత జిల్లా పోలీస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమైనది. మహేందర్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అనేక పురస్కారాలతో సత్కరించింది. 2010లో సేవా పథకం, 2018లో ఉత్తమ సేవా పతకం, 2025లో మహోన్నత సేవ పథకం లభించడం ఆయన సేవల గొప్పతనానికి నిదర్శనం. అదనంగా తన సేవా కాలంలో 100కు పైగా రివార్డులు, అవార్డులు అందుకోవడం ఆయన ప్రతిభను ప్రతిబింబిస్తుంది. విధి నిర్వహణలో ఆయన చూపిన సౌమ్యత్వం, నిజాయితీ, నైతిక విలువలు ఆయనను ఇతరులకంటే ప్రత్యేకంగా నిలబెట్టాయి. సహచరులతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం, కిందిస్థాయి సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. కఠిన నిర్ణయాలు తీసుకునే సమయంలో కూడా మానవతా దృక్పథాన్ని కోల్పోకుండా ఉండటం ఆయన వ్యక్తిత్వానికి మరింత విలువ చేకూర్చింది. మొత్తానికి, శ్రీ ఎస్. మహేందర్ పోలీస్ శాఖకు ఒక అమూల్యమైన ఆస్తి. ఆయన సేవలు, విలువలు, కృషి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన వంటి అధికారులు ఉండటం పోలీస్ శాఖకు గర్వకారణం. పదవీ విరమణ అనంతరం అనుభవం, మార్గనిర్దేశం సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించాలి.





## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై కాట శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆగ్రహం

### బీరంగూడ గుడిలో ప్రమాణానికి సిద్ధమా అంటూ సవాల్!

**పటాన్‌చెరు: ఏప్రిల్ 01 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తీరును, ఆయన చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తన స్థాయి గురించి మాట్లాడే హక్కు ఎమ్మెల్యేకు లేదని, తమది ఆస్తులు అమ్ముకుని పేదలకు అండగా నిలబడిన చరిత్ర కలిగిన కుటుంబమని ఆయన గుర్తు చేశారు.

ముఖ్య అంశాలు:

**నీ స్థాయి ఏంటి?:**

"స్థాయి గురించి మాట్లాడుతున్నావు.. నీకు ఏ స్థాయి కావాలి? పూటకో పార్టీ మారడమా? లేక భూ కబ్జాలు చేయడమా నీ స్థాయి?" అంటూ కాట శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యేను నిలదీశారు. కాట కుటుంబం పెట్టిన రాజకీయ బిక్షతోనే మహిపాల్ రెడ్డి నేడు ఎమ్మెల్యేగా ఉన్నారని విమర్శించారు.

**అవినీతి చిట్టా బహిర్గతం:**

ఎమ్మెల్యే అక్రమంగా వందల కోట్లు సంపాదించారని ఆరోపిస్తూ, దానికి సంబంధించిన ఈడీ అటాచ్ చేసిన పత్రాలను మీడియా ముందు బహిరంగపరిచారు. సర్వే నంబర్ 62, 64, 65, 178 మరియు 453 లలో అక్రమంగా ప్లాట్లు చేసి అమ్ముకోవడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారని, పార్కు స్థలాలను కూడా వదలని చరిత్ర ఆయనదని ధ్వజమెత్తారు.

**శివాలయంలో ప్రమాణానికి సిద్ధమా?:**

**చైర్మన్ పదవి కోసం తాను డబ్బులు** తీసుకున్నానని ఎమ్మెల్యే చేసిన ఆరోపణలను శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా పరిగణించారు. "నీ ఆరోపణలు నిజమైతే రేపు ఉదయం 11 గంటలకు బీరంగూడ శివాలయంలో పసుపు బట్టలతో ప్రమాణం చేద్దాం, నువ్వు సిద్ధమా?" అని సవాల్ విసిరారు.

**వెన్నుపోటు రాజకీయాలు:**

ఎమ్మెల్యే గెలిచిన మూడు సార్లు వెన్నుపోటు రాజకీయాలతోనే గెలిచారని, నిన్ను నువ్వు కాపాడుకోవడానికే పార్టీలు మారుతున్నావని ఎద్దేవా చేశారు. గతంలో తన సర్పంచ్ పదవిని గూడెం మహిపాల్ రెడ్డి, హరీశ్ రావు కలిసి తీయించారని ఆవేదన వ్యక్తం చేశారు.



**రెండేళ్లలో నిజాలు బయటపెడతా:** వచ్చే రెండేళ్లలో ఎమ్మెల్యే అవినీతి బాగోతాన్ని పూర్తిగా బయటపెడతానని, అవసరమైతే తన ప్రాణ త్యాగానికైనా సిద్ధమే తప్ప తీసుకున్న స్టాండ్‌లో వెనక్కి తగ్గేది లేదని కాట శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..